APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి సంపుటి 20 సంచిక 64 గురువారం 5 నవంబర్ 2026 పేజీలు 8 వెల- 5 రూ



ఏపీలో గెలిచిన మేయర్లు, చైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే ?



సీఎం చంద్రబాబుతో మేజర్ జనరల్ జి.శ్రీనివాస్ భేటి



అమరావతి, భీమోదయం: తెలంగాణా-ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సచివాలయంలో ముఖ్యమంత్రితో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఏపీ తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించి స్థానిక మిలటరీ లోకల్ అథారిటీగా వివిధ అంశాలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సైనిక దళాలకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.

భగవంత్ మాన్‌పై రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

- పంజాబ్ సీఎం మద్యం సేవించేవారని రాహుల్ ఆరోపణ
- పార్లమెంట్‌లో ఉన్నప్పుడు ఆయన
- నిత్యం మత్తులో ఉండే సీఎం డ్రగ్స్ సమస్యను ఎలా అరికడతారని ప్రశ్న
- డ్రగ్స్ నిర్మూలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆప్‌పై విమర్శలు
- పంజాబ్‌లో ఏ ప్రాంతం నుంచి మాదకద్రవ్యాలను నిర్మూలించారో చెప్పాలని డిమాండ్



గొల్లకొండ నుంచే హైదరాబాద్ అభివృద్ధికి పునాది



- సదర్ సమ్మేళనానికి రాష్ట్ర పండుగ హోదా
- యాదవుల ఆత్మగౌరవానికి ప్రభుత్వం పెద్దపీట
- సదర్ నిర్వహణకు రూ.5 కోట్లు మంజూరు
- యాదవులకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం
- కులగణనలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- మూసీ, మెట్రో, ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సహకరించండి
- యాదవుల హక్కులు, వాటా వారికి దక్కేలా చర్యలు

హైదరాబాద్ :నీలగిరి వార్త

సదర్ సమ్మేళనం యాదవులకే కాదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆత్మగౌరవ ప్రతీక అని..ఇది అద్భుతమైన కార్యక్రమమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో తాము కులగణన చేసి చూపించామని, తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా కులగణన నిర్వహించామన్నారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవస రం ఉందని, ఇందుకు యాదవుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లకొండ అని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. యాదవుల సహకారంతోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా

మిగతా 2లో

రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఘాటు విమర్శలు

'ఈఎంఐ ముఖ్యమంత్రి' అంటూ ఎద్దేవా

కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే రాష్ట్రానికి నష్టమే

భూ దందాలు, కమీషన్ల కోసమే పార్టీ మార్పులు: కేటీఆర్

- కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని వ్యాఖ్య
- ఢిల్లీ పార్టీలతో తెలంగాణకు అన్యాయం
- వారానికి రెండుసార్లు ఢిల్లీకి సీఎం పర్యటనలు
- రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం
- తెలంగాణకు కేంద్రం ఏం చేసిందో చెప్పాలి
- మెట్రో, జాతీయ ప్రాజెక్టులపై కేంద్రాన్ని ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్: నీలగిరి వార్త

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీ పార్టీల వల్ల తెలంగాణకు ఎలాంటి న్యాయం జరగదని, కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒకటేనని విమర్శించారు. ఢిల్లీ నాయకుల ముందు తెలంగాణ నాయకులు వణుకుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు పార్టీలను మరోసారి నమ్మితే తెలంగాణను ఢిల్లీకి లేదా గుజరాత్‌కు అమ్మేస్తారని ఆరోపించారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రియాంక గాంధీ బౌన్సర్లు నెట్టివేసే పరిస్థితి వచ్చింది. అమిత్ షా ముందు బండి

- మిగతా 2లో పేజీలో

సీఎం సహాయ నిధికి కోటి విరాళం ఇచ్చిన విట్ సంస్థ



అమరావతి, నీలగిరి వార్త

ముఖ్యమంత్రి సహాయ నిధికి అమరావతిలోని వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూ. 1 కోటి విరాళాన్ని అందజేసింది. ఆ సంస్థ చైర్మన్ జి.విశ్వనాథన్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాన్ని అందజేశారు. అర్నబ్, మురసు తుఫాన్ల ప్రభావంతో ఏపీ తీవ్రంగా నష్ట పోయిందని, తుఫాను బాధితులకు సహకారం అందించేలా వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ విరాళాన్ని అందిస్తున్నట్టు వివరించారు. విరాళం ఇచ్చిన విట్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు.

బెజవాడ బరిలో బోల్తాపడ్డ ఏబీవీ!

-మేయర్ ఎన్నికల్లో చుక్కెదురు

వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో బరిలోకి.. ఫలితాల్లో ఘోర నిరాశ

కేవలం 12,642 ఓట్లకే పరిమితమైన మాజీ ఐపీఎస్ అధికారి

-డిపాజిట్ సైతం గల్లంతు

- విజయవాడ మేయర్ ఎన్నికల్లో మాజీ ● ఐపీఎస్ అధికారికి ఘోర పరాజయం
- వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ
- రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవాలన్న ప్రయత్నానికి ఓటర్ల షాక్
- 4,46,021 ఓట్లు పోలవగా.. ఏబీవీకి దక్కింది 12,642 ఓట్లే
- కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు భారీ ఆధిక్యం



విజయవాడ, నీలగిరి వార్త మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రాజకీయ ప్రయోగం బెజవాడ మేయర్ ఎన్నికల బరిలో ఘోరంగా విఫలమైంది. తనకున్న అధికారిక అనుభవం, వ్యక్తిగత గుర్తింపు, రాజకీయ పార్టీల మద్దతు తనను విజయవంతమైన ప్రత్యామ్నాయంగా నిలబెడతాయని భావించిన ఆయనకు ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగినప్పటికీ కనీస స్థాయిలోనూ ప్రజల మద్దతు కూడగట్టుకోలేకపోయారు.

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



- పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే బయటకు పంపించాలి
- వరద ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి



గొల్లకొండ నుంచే హైదరాబాద్ అభివృద్ధికి పునాది



సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలన్న ఆలోచన చేయలేదని, గొల్ల కులస్తులు కోరగానే రాష్ట్ర పండుగగా ప్రకటించామని, సదర్ సమ్మేళనం నిర్వహణకు రూ.5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వంలో గొల్ల కులస్తులకు సముచిత స్థానం కల్పించామని రేవంత్‌రెడ్డి అన్నారు.

అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని, ఈశ్వరమ్మ యాదవ్‌ను యాదగిరిగుట్ట బోర్డు సభ్యురాలిగా నియమించామని వివరించారు. యాదగిరిగుట్ట గోశాలలో గోసంరక్షణ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో యాదవుల వాటా వారికి దక్కేలా చర్యలు తీసుకుంటామన్నారు. బిహార్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించి, నేరగాళ్ల రాజ్యంగా మారిందని ఆర్జేడీ చీఫ్, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ విమర్శించారు. నగరంలో తమకు లభించిన అపూర్వ స్వాగతం మనసుకు తాకాయని, ఇంకా చారిత్రక సంప్రదాయం కొనసాగడం ఎంతో ప్రశంసనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అందరివాడని, అన్ని కులాలను అధ్యయనం చేసి, అందరికీ అన్ని రంగాల్లో లబ్ధి చేకూర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. ఆయన రేవంత్‌రెడ్డి కాదని, రేవంత్ యాదవ్ అని, సందర్భాన్ని బట్టి రేవంత్ యాదవ్, ముదిరాజ్, గౌడ్ అని అన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, మల్లు రవి, కె. రఘువీర్ రెడ్డి, అఖిలేష్ యాదవ్ సోదరుడు, మాజీ ఎంపీ ధర్మేంద్ర యాదవ్, మాపీ ఎంపీ కేవీపీ రామచందర్‌రావు, మాజీ మంత్రి కృష్ణయాదవ్, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ వ్యూ



అమరావతి, మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ వ్యూ నిర్వహించారు. గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. చిలకలూరిపేట, ఒంగోలు, కొత్తపట్నం, చినగంజాం, చీరాల, బాపట్ల ప్రాంతాల్లోని తుఫాన్ నష్టాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, గ్రామాలను చుట్టి ముట్టిన నీరు, దిగ్భంధమైన రోడ్లను ఏరియల్ వ్యూ ద్వారా సీఎం పరిశీలించారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

-కూటమి పార్టీల నేతలకు చంద్రబాబు పిలుపు

అమరావతి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయం సాధించాలని, అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సాధించిన ఘన విజయం స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అమరావతి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించడంపై నేతలను, కార్యకర్తలను చంద్రబాబు అభినందించారు. ఈ గెలుపు కూటమి ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ప్రజలకు మనం అండగా నిలిస్తే, వారు మనతోనే ఉంటారని ఈ ఫలితాలు నిరూపించాయి. కూటమి ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు వారు పట్టం కట్టారు అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కొన్నిచోట్ల ఓటమి పాలైనా, అక్కడ కూడా కూటమి రెబెల్ అభ్యర్థులే గెలిచారని, స్థానిక సమన్వయ లోపాల వల్లే కొన్ని స్థానాలు కోల్పోయామని విశ్లేషించారు.

ఈ సందర్భంగా కూటమి ఐక్యతపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మిత్రపక్షాలను గౌరవించుకోవాలని, కూటమిలోని ఏ పార్టీ అభ్యర్థి అయినా మన అభ్యర్థిగానే భావించి పనిచేయాలని హితవు పలికారు. కుటుంబంలో, పార్టీలో అభిప్రాయ భేదాలు సహజం. కానీ ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి. కూటమి ఐక్యతకు భంగం కలగకూడదు. పొత్తు ధర్మాన్ని పాటించని వారిని వదులుకో వడానికి కూడా సిద్ధం అని గట్టిగా హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో సీట్లు దక్కని వారికి నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసినా సంక్షేమాన్ని కొనసాగిస్తూనే, డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. గొడ్డలి పార్టీ హింసను ప్రేరేపిస్తోందని, ఓటమి భయంతో ప్రభుత్వంపై బురదజల్లుతోందని విమర్శించారు. వారి ఉచ్చులో పడకుండా సంయమనం పాటించాలని శ్రేణులకు సూచించారు.

ఈ టెలికాన్ఫరెన్స్‌లో జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

అమరావతి,మురసు తుఫాన్, భారీ వర్షాల నేపథ్యంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, అడ్వైజర్ వెంకటేశ్వ రరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, పలువురు చీఫ్ ఇంజనీర్లు (సీఈలు), సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఎస్ఈలు) ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.మురసు తుఫాన్ ప్రభావంతో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని మంత్రి నిమ్మల తెలిపారు. పర్చూరు, బాపట్ల, చీరాల, ప్రత్తిపాడు ప్రాంతాల్లో నల్లమడ, పర్చూరు డ్రైన్లు గరిష్ట నీటిమట్టానికి మించి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.భారీ వర్షాల కారణంగా పంట పొలాల్లో నిలిచిన నీటిని కెనాల్స్, డ్రైన్ల ద్వారా వెంటనే బయటకు పంపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. బుడమేరు, ఎర్రకాలువ, గోనెలవాగు, తమ్మిలేరు, ఏలేరు నదులు, వాగులు, రిజర్వాయర్లకు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి ప్రకాశం బ్యారేజీకి 71 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని మంత్రి తెలిపారు. బుడమేరు క్యాచ్‌మెంట్ ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని బుడమేరు డైవర్షన్ కెనాల్ ద్వారా కృష్ణా నదిలోకి తరలిస్తున్నామని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ పటిష్టమైన ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

గత రెండు రోజులుగా విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎనికేపాడు అండర్ టన్నెల్ (యూటీ) నుంచి 3 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి తరలిస్తున్నామని తెలిపారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఆధారంగా తగిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలింగ్ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో సుమారు 2,52,000 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో సిబ్బంది కొరత తలెత్తకుండా అవసరమైన సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం సుమారు 52,000 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు.

పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీడియోగ్రఫీని కేవలం బయటకే పరిమితం చేయకుండా, పరిస్థితులను బట్టి లోపల కూడా నిర్వహించాలని సూచించారు. అయితే, ఓటు రహస్యానికి ఎలాంటి భంగం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నప్పుడు సంబంధిత ఘటనకు సంబంధించిన దృశ్యాలను తప్పనిసరిగా రికార్డు చేయాలని ఆదేశించారు.

గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగి సుమారు 2.61 కోట్లకు చేరుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు, ఎన్నికల సిబ్బంది ముందస్తు ప్రణాళికతో, క్షేత్రస్థాయిలో సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. మైక్రో లెవెల్ ప్లానింగ్‌తో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ

మున్సిపల్ ఎన్నికలను ఎన్నికల కమిషనర్ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. అదే తరహాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను కూడా ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మైక్రో లెవెల్ ప్లానింగ్ రూపొందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ మాట్లాడుతూ

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,821 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, వాటిలో 2,051 స్థానాలు ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. మిగిలిన 7,770 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ స్థానాల్లో మొత్తం 18,843 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టామని తెలిపారు.

బెజవాడ బరిలో బోల్తాపడ్డ ఏబీవీ!

మొత్తం 4,46,021 ఓట్లు పోలవగా, ఏబీవీకి కేవలం 12,642 ఓట్లు మాత్రమే లభించాయి. మరోవైపు కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ 2,65,888 ఓట్లు సాధించగా, వైసీపీ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మికి 1,35,016 ఓట్లు వచ్చాయి. ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులతో పోలిస్తే ఏబీవీ సాధించిన ఓట్లు అత్యల్పంగా నిలిచాయి. ఎన్నికల ప్రచారంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రత్యేకంగా చాటుకునే ప్రయత్నం చేసినా, ఆ ప్రచారం ఓటర్లను ప్రభావితం చేయలేకపోయింది. నగర సమస్యల పరిష్కారం, పన్నుల భారం తగ్గింపు, మెరుగైన పౌర సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రస్తావించినప్పటికీ అవి ఓట్ల రూపంలో ప్రతిఫలించలేదు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా తనకు మద్దతు లభిస్తుందన్న ఆశలు కూడా ఫలించలేదు. కాంగ్రెస్, వామపక్షాల మద్దతు ఉన్నప్పటికీ ఆ పార్టీల ఓటు బ్యాంకును సైతం తనవైపు తిప్పుకోవడంలో విఫలమయ్యారు. ఒకవైపు ప్రచారంలో ప్రత్యామ్నాయ రాజకీయాల గురించి మాట్లాడుతూనే, మరోవైపు ఆ ప్రత్యామ్నాయానికి అవసరమైన ప్రజా బలాన్ని నిరూపించుకోలేకపోయారు.

కనీసం గౌరవప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపోవడం ఆయన రాజకీయ ప్రయత్నానికి ఎదురైన ప్రధాన ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన కనీస ఓట్లను సాధించకపోవడంతో డిపాజిట్ కూడా కోల్పోయారు.

భగవంత్ మాన్‌పై రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

సంగ్రూర్: పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యక్తిగత విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో ఉన్న సమయంలో భగవంత్ మాన్ మద్యం సేవించినట్లు వాసన వచ్చేదని రాహుల్ ఆరోపించారు. ప్రతిరోజూ సాయంత్రం మత్తులో ఉండే ముఖ్యమంత్రి డ్రగ్స్ సమస్యను ఎలా అరికడతారని ఆయన ప్రశ్నించారు.పంజాబ్‌లో డ్రగ్స్ నిర్మూలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ.. రాష్ట్రంలో ఏ ప్రాంతం నుంచి మాదకద్రవ్యాలను నిర్మూలించిందో చెప్పాలని రాహుల్ నిలదీశారు. సంగ్రూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పంజాబ్ ప్రజల కోసం పోరాడే నాయకుడు రాష్ట్రానికి అవసరమని, ఢిల్లీ నుంచి నడిచే ప్రభుత్వం కాకుండా పంజాబ్ నుంచే పాలన సాగించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాహుల్ పిలుపునిచ్చారు.కాగా 2019లో ఓ సభలో కేజ్రీవాల్ సమక్షంలో మద్యం మానేస్తానని భగవంత్ మాన్ ప్రకటించారు. అయితే రాజకీయ ప్రత్యర్థులు మాత్రం తనను కావాలనే మద్యానికి బానిసగా చిత్రీకరిస్తున్నారని గతంలో ఆయన ఆరోపించారు. వచ్చే ఏడాది పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అక్రమాలకు తావివ్వొద్దు

అమరావతి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు, వీడియో రికార్డింగ్, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి, ఓటర్లకు భయంలేని వాతావరణం కల్పించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణ మూర్తి, తదితరులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు, బెదిరింపులకు పాల్పడకుండా ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు అధికార కూటమికి అనుకూలంగా కాకుండా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. నామినేషన్ల దశ నుంచి ఉపసంహరణలు, పోలింగ్, కౌంటింగ్ వరకు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవస్థలను ఉపయోగించుకున్న పరిస్థితులు కనిపించాయని, రాబోయే ఎన్నికల్లో అలాంటి చర్యలకు తావులేకుండా ఎస్ఈసీ పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులు, పోలీసులపై న్యాయపోరాటం చేసి చట్టం ముందు నిలబెడతామని లేళ్ల అప్పిరెడ్డి హెచ్చరించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభమైంది. నామినేషన్ల నుంచి స్ట్రూటినీ, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలోనూ పోలీసులను, రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేసింది. ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకొని ఓట్లు అడిగే ధైర్యం లేక అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడ్డారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, ఏలూరు, డోన్, సాలూరు, గుంటూరు, ఒంగోలు, నూజివీడు, పలమనేరు తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయాలను అడ్డుకొని ఫలితాలను మార్చిన పరిస్థితులు కనిపించాయి. ఒంగోలు, విశాఖపట్నంలో పోలింగ్ శాతానికి సంబంధించి అధికారులు ప్రకటించిన లెక్కల్లోనూ వ్యత్యాసాలు ఉన్నాయి.

రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఘాటు విమర్శలు

ఈఎంఐ ముఖ్యమంత్రి' అంటూ ఎద్దేవా

సంజయ్ బౌన్సర్ కంటే దారుణంగా తయారయ్యారు. కేంద్ర మంత్రిగా ఉండికరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దు. అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారు. రాష్ట్రానికి ఒక్క మెట్రో ప్రాజెక్టు అయినా ఇచ్చారా? ఒక్క జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థను మంజూరు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణకు కేంద్రం నుంచి ఏం సాధించారో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఈఎంఐ ముఖ్యమంత్రి'. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళ్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ఢిల్లీ పర్యటనలు, రాజకీయ ప్రయోజనాలపైనే ఆయనకు ఆసక్తి ఉంది. అమిత్ షా కంటే వయసులో చిన్నవాడైన రాంచందర్ రావు ఆయన కాళ్లకు నమస్కరించడం ఏంటి?. రాజకీయాల్లో అంతగా దిగజారి వ్యవహరించాల్సిన అవసరం ఏం వచ్చింది. మరోవైపు, భూ దందాలు, కమీషన్ల కోసమే ఎమ్మెల్యే గాంధీ రేవంత్ రెడ్డి పంచన చేరారు' అని ఆరోపించారు.

యుజిడి పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన

కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి తారా.

నగర ఆదాయ వనరులు, ఆదాయ పెంపునకు ఉన్న అవకాశాలపై వివరాలు వెల్లడించిన. కమిషనర్ టి.వెంకన్న



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. నగరంలో భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ ఏర్పాటుకు ఆమోదం లభించిన నేపథ్యంలో, ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక అంశాలపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డి. తారా బుధవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాంకేతిక సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ టి.వెంకన్న క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూజీడీ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ సాంకేతిక అంశాలను సమీక్షించిన అదనపు కార్యదర్శి, తదుపరి కార్యాచరణపై పలు సూచనలు చేశారు. అదేవిధంగా , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదాయ వనరులు, స్వంత ఆదాయాన్ని మరింత పెంచుకునేందుకు ఉన్న అవకాశాలపై కమిషనర్‌ను వివరాలు కోరారు. దీనిపై కమిషనర్, ప్రస్తుతం కార్పొరేషన్‌కు సమకూరుతున్న ఆదాయ మార్గాలతో పాటు, అదనపు ఆదాయ సమీకరణకు చేపట్టదగిన వివిధ చర్యలను గురించి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సర్వే, త్రీడీ మ్యాపింగ్ సమర్థవంతంగా నిర్వహించుటకు చర్యలు.

హనుమకొండ జిల్లా కలెక్టర్,

జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్.




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.వరంగల్ నగరాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సుస్థిర, ప్రణాళికాబద్ధ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జీడబ్ల్యూఎంసీ--ఎన్ఐటీ వరంగల్ మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా నగరవ్యాప్తంగా డ్రోన్ సర్వే, త్రీడీ మ్యాపింగ్ చేపట్టే అంశంపై బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్లు శంకర్, శశి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో డ్రోన్ సర్వే నిర్వహణ, త్రీడీ మ్యాపింగ్ రూపకల్పన, సాంకేతిక విధానాలు, అమలు సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈ సాంకేతికత ద్వారా నగర మౌలిక సదుపాయాల సమగ్ర డిజిటల్ సమాచారాన్ని సేకరించి, భవిష్యత్తు పట్టణాభివృద్ధి ప్రణాళికలను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజెంటేషన్‌ను సమీక్షించిన హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ ఐఏఎస్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న డ్రోన్ సర్వే, త్రీడీ మ్యాపింగ్ అమలుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, ఎన్ఐటీ నిపుణులు, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఐటీ మేనేజర్ రమేష్, టౌన్ ప్లానింగ్ అధికారులు అవినాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆర్థిక పథకాలు -- ప్రగతికి సరికొత్త అడుగులు



కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త 4నవంబర్ 26 కరీంనగర్ రూరల్ నగునూరు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో దుబ్బపల్లి గ్రామంలో ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అండ్ సాచ్యురేషన్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రా బి ఐ ఏ జి ఎం చిరంజీవి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు,ప్రభుత్వ ఆర్థిక పథకాల ప్రయోజనాలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని,కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ,అటల్ పెన్షన్ యోజన (ూూ) వంటి పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు.ఖదీ× ూా+వీ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ,గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు,పొదుపు,బీమా, పెన్షన్ పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా ఆర్థిక భద్రత, స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు.డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో యూ బిఐ నగునూరు బ్రాంచ్ మేనేజర్ సృజన్,సీఫల్ కౌన్సిలర్లు తొర్తి శ్రీనివాస్,క్రాంతి కుమార్,దీజ దూడం శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి,ఉపసర్పంచ్ అలువాల శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి సుజాత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి ఎల్ బి నగర్ కాదు, ఇది ఎల్ బి నగర్...



హైదరాబాద్ బ్యూరో నీలగిరి వార్త పొరుగు ఉరోడు వచ్చి ఊరికి తోరణం కట్టినట్లు ఉంది ఎల్ బి నగర్ దుస్థితి. విజయవాడ జాతీయ రహదారికి అంటిపెట్టు కుని ఉండే ఎల్.బి. నగర్ ప్రాంతానికి దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్ళలో నాటి ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి పేరుతో నామకరణం చేశారు. అందుకు సాక్షిగా నిలుస్తుంది సిరీస్ పరిశ్రమ ముందు ఉన్న ఆయన విగ్రహం. ఇటీవల సిరీస్ భూములను కొన్న ప్రముఖ వాసవి బిల్డర్ బహుళ అంతస్థులు నిర్మించుకొని మెట్రో రైలు స్టేషన్లు, ప్రధాన రోడ్లమీద వాసవి ఎల్ బి నగర్ పేరుతో హోడింగ్స్, డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేస్తూ ఎల్ బి నగర్ పేరును మార్చే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు మండిపడు తున్నారు. వాసవి బిల్డర్ వేసే బిస్కెట్లకు ఆశ పడి కొందరు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రశ్నించటం లేదని స్థానిక ప్రజా సంఘాలు, ఎల్ బి నగర్ ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. కొందరు ప్రజా ప్రతినిధు లు సదరు వాసవి బిల్డర్స్ తో లాలూచీ పడడంతో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి వాసవి కబంధ హస్తాల్లో చిక్కుకోవడం జరిగిందని సరూర్ నగర్ తహసీల్దార్, జిల్లా కలెక్టర్, లోకాయుక్తకు పలువురు ఫిర్యాదు చేశారు. సదు రు బిల్డర్ వెంటనే వాసవి ఎల్ బి నగర్ పేరు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేయడం, హెచ్చరికలు చేయడం నగరంలో తీవ్ర చర్చకు తెరలేపింది.

ఉసురు తీసిన ఉచిత ప్రయాణం?



ఆకాశమంత ఆవేశం
వేదనై రోదిస్తున్న ఆవేదన

గ్రహపాటంత ఆగ్రహం
నిగ్రహం కోల్పోయిన
ఉచిత ప్రయాణం
క్షణ పాటంత రౌడీయిజం
మానవత్వానికే
ప్రశ్నార్థకమైన విధి నిర్వహణ
ఎవరి ముఖ కవళికలో ఏముందో
ప్రవళిక ముఖ కవళికలు
లోకంలోని ప్రతి ముఖాన్ని ప్రశ్నిస్తున్నాయి

--- కట్టెకోల చిన నరసయ్య
9951260316

(ఉచిత ప్రయాణికురాలి దాడిలో గాయపడి మృత్యువుతో పోరాడి తనువు చాలించిన కండక్టర్ ప్రవళికకు నివాళులర్పిస్తూ...)

ఆర్ట్స్ కళాశాలలో తెలుగు పాఠ్యపుస్తకాల ఆవిష్కరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన డిగ్రీ తెలుగు పాఠ్యపుస్తకాలు 'సాహితీ మంజీర', 'సాహితీ కిన్నెర' గ్రంథాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానం, సాహిత్య అభిరుచి, సృజనాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో మాతృభాష కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన తెలుగు విద్యను అందించడంతోపాటు, తెలుగు భాషా సాహిత్య వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయడానికి ఇటువంటి పాఠ్యపుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. తెలుగు విభాగం అధ్యాపకులు సమిష్టిగా కృషిచేసి పాఠ్యపుస్తకాలను రూపొందించడం అభినందనీయమన్నారు.తెలుగు విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ఈ పుస్తకాలు డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశాలపై సమగ్ర అవగాహన కల్పించడంతోపాటు, తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలుగు విభాగాధిపతి డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఆగపాటి రాజకుమార్, డాక్టర్ చంద్రమౌళి , డాక్టర్ కళ్యెబోయిన కుమారస్వామి, డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం, డాక్టర్ గూడెపు అనిత, స్రవంతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

కామారెడ్డి మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం

జూనియర్లపై ర్యాగింగ్ కు పాల్పడ్డ 14 మంది సీనియర్లు సస్పెన్షన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీలో, మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించినప్పటికీ కొన్నిచోట్ల జూనియర్లపై సీనియర్లు ర్యాంగికు పాల్పడుతున్నారు. వైద్యవృత్తి అంటే ఎంతో పవిత్రమైంది. ఈ వృత్తిలో రాణించి పలువురికి వైద్య సేవలు అందించి వారి ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన వైద్య విద్యార్థుల ర్యాగింగ్ కు పాల్పడడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో జూనియర్లపై 14 మంది సీనియర్లు ర్యాగింగ్ కు పాల్పడ్డ ఘటన కలకలం రేపింది. జూనియర్ పై ర్యాగింగ్ పాల్పడ్డ 14 మంది సీనియర్లను సస్పెన్షన్ కు గురయ్యారు. నలుగురు సీనియర్లను ఆరు నెలలపాటు సస్పెండ్ చేసిన అధికారులు. పదిమంది సీనియర్లను నాలుగు నెలలపాటు సస్పెండ్ చేసిన అధికారులు. ఎన్ ఎం సి ర్యాగింగ్ సెల్ కు ఆన్లైన్ ద్వారా బాధిత విద్యార్థుల ఫిర్యాదు. వీడియో ఆధారాల తో ర్యాగింగ్ జరిగినట్లు నిర్ధారణ చేసిన అధికారులు.

కరువును శాస్త్రీయంగా అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలం

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 50 వేల కోట్ల కరువు సహాయం అందించాలి.

జిల్లాలో అన్ని మండలాలను అధిక కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి.

కరువు సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలి.

కలెక్టరేట్ ధర్నాలో ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి శాస్త్రీయంగా అంచనా వేయకుండా పెరుగుతున్న కరువు తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తున్నారని ఇప్పటికైనా తక్షణమే వరంగల్ జిల్లా మొత్తాన్ని అధిక కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. కేంద్రం రాష్ట్రానికి 50 వేల కోట్ల కరువు నిధిని ఇవ్వాలని కోరారు.ఈరోజు ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుంచి ర్యాలీ నిర్వహించి స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో కేవలం 8 మండలాలని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించి మిగతా ఐదు ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి చెరువులు కుంటల్లో నీరు లేక రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయి దిగుబడి తగ్గి పెట్టుబడి రాక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టించుకో కపోవడం అలాగే ఉపాధి పనులు తగ్గిపోయి వ్యవసాయ కూలీలు కార్మికులు పనుల కోసం ఎదురు చూస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా కరువు తీవ్రతను జిల్లా యంత్రాంగం సరిగా అంచనా వేయడంలో వైఫల్యం చెందిందన్నారు. జిల్లాలోని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు తక్షణమే వరంగల్ జిల్లా అధిక కరువు ప్రాంతంగా ప్రకటించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. తక్షణమే కరెంటు కోతలను నివారించి రైతులకు నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. 14 రకాల నిత్యవసర వస్తువులను పేదలందరికీ ఉచితంగా అందించాల న్నారు. కరువుతో పంటలు కోల్పోయిన రైతాంగా నికి పత్తి మిర్చి ఎకరాకు 50,000 మొక్కజొన్న వరి పంటలకు ఎకరాకు 30 వేలు ఇతర పంటలకు 20వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మోర్తాల చందర్ రావు గోనె కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు తీవ్రత ఉన్నప్పటికీ కేవలం 2 55 మండలాలనే మధ్యస్థ కరువు మండలాలుగా 111 మండలాలను అధిక కరువు మండలాలుగా గుర్తించి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు వ్యవసాయ కూలీలకు తక్షణమే 200 రోజుల పని దినాలు కల్పించి 400 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి సహాయకచల చేపట్టాలని కోరారు.రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు ముక్కెర రామస్వామి నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ కరువు తీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు మంచినీటి ఎద్దడి ఉపాధి లేమి లేకుండా తక్షణమే బడ్జెట్ కేటాయించి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తక్షణ సాయం కింద 20 వేల కోట్లు అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం పార్టీ ప్రతినిధి బృందం జిల్లా డిఆర్ఓ విజయలక్ష్మి ద్వారా ప్రభుత్వానికి డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు సింగతి సాంబయ్య, నర్ర ప్రతాప్, వంగల రాగసుధ ,కనకం సంధ్య, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్ ,సుంచు జగదీశ్వర్, బలుసుకూరి నరసయ్య, గణిపాక ఓదెలు, మహమ్మద్ ఇస్మాయిల్, ఐతం నాగేష్, మాలి ప్రభాకర్ ,,నరసయ్య గూడ సురేష్, ఉడుత గణేష్ లతోపాటు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ తిరుపతిరావుకుశుభాకాంక్షలు



కరీంనగర్ ప్రతినిది నీలగిరి వార్త, కరీంనగర్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న శ్రీ వై. తిరుపతిరావు కి జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి డి ఇ ఒ గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించిన సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (ఎచీ+ూం) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగం లక్ష్మణరావు ఆధ్వర్యంలో నాయకులు వై. తిరుపతిరావు ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, టీఎన్జీవోల డైరీని బహూకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, పరస్పర సమన్వయం తదితర అంశాలపై వారితో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘ నాయకులు సర్దార్ హర్మిన్దర్ సింగ్ రాగి శ్రీనివాస్, రాజేష్ భరద్వాజ్ లవకుమార్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, శంకర్, తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన వై. తిరుపతిరావు కి టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

రేపు జరిగే నరకాసుర వద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.ఉర్సు గుట్ట కూడా ప్రాంగణంలో జరుగు నరకాసుర వద ఉత్సవాలు జయప్రదం చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి కోరారు.బుధ వారం రోజున శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు మరుపల్లి రవి మాట్లాడినారు ఎన్నో ప్రయాసలు కూర్చి గతంలో జరిగిన యదార్థ సంఘటనలు నేటి తరానికి తెలియజేయడానికి నరకాసురవద ఉత్సవాలు జరుపుతున్నామని నరకాసురవద ఉత్సవము చెల్లించిన తర్వాతనే వ్రతములు నోములు పూజలు చేసుకుంటే పుణ్యప్రదం అని వేద బ్రాహ్మణులు తెలియజేస్తున్నారన్నారు క్రూరడైన నరకాసురుని సంహరించడానికి 58 ఫీట్ల ఎత్తుతో తయారు చేసిన బొమ్మకు పెద్ద ఎత్తున బాంబులు అమర్చి పేల్చి వేస్తామని సాయంత్రం 6:00 నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపినారు ఇట్టి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండ సురేఖ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్లమెం ట్ సభ్యురాలు కడియం కావ్య ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, కూడా చైర్మన్ గుండు సుధారాణి, మాజీ శాసన మండలి సభ్యులు కొండ మురళీధర్ రావు ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేతా రెడ్డి జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద చాహత్ బాజ్పాయ్ జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ వెంకన్న డిసిపి దార కవిత అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు అడిషనల్ కలెక్టర్ ఆర్డిఓ కిలా వరంగల్ మండల తాసిల్దార్ ఇక్బాల్ పాల్గొంటారని తెలిపినారు ఈ కార్యక్రమంలో నరకాసుర వద ఉత్సవ కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి ,మరుపల్ల గౌతమ్, అవునూరీ రామ్మూర్తి ,వనం కుమార్, శెట్టి మోహన్, తవుటం నరసింహ, కాటం సతీష్, ద్రౌపతి సురేష్ ,కుండే రాజు, మరుపల్ల శివ ,మంద పవన్, పొలం రంజిత్ కుండే సదానందం గౌడ కోటేశ్వర్ బలబద్ర శివకృష్ణ గూడూరు బాలాజీ లు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి తిమింగలం సస్పెన్షన్ పట్ల ముదిరాజ్ సంఘం ఓకే హర్షం!

పేద మత్స్యకారుల పొట్టకొట్టిన అవినీతి అధికారిపై ముదిరాజ్ సంఘం తీవ్ర ఆగ్రహం..

త్వరితగతిన చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 4: మత్స్యశాఖలో సుదీర్ఘకాలంగా తిష్టవేసి, అధికార బలంతో పేద మత్స్యకారుల రక్తాన్ని పిండిన అవినీతి అధికారి ఆంజనేయ స్వామి పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేయడం పట్ల రాష్ట్ర, జిల్లా ముదిరాజ్ సంఘం తీవ్ర హర్షం వ్యక్తం చేసింది.. అవినీతి అధికారి సస్పెండ్ అయిన వార్త తెలియగానే రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్థులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చోప్పరి శంకర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో ముదిరాజ్ కుల పెద్దలు, సంఘం ప్రతినిధులు ఒకేతాటిపై కూర్చొని అవినీతి అధికారి అక్రమాల సామ్రాజ్యాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ... సస్పెండ్ అయిన అధికారి ఒక లంచాల పిశాచిలా ప్రవర్తించాడని మండిపడ్డారు.. కేవలం కోమట్లగూడెం సొసైటీకే పరిమితం కాకుండా, జిల్లా వ్యాప్తంగా వందలాది నకిలీ సభ్యత్వాలను సృష్టించి సాంప్రదాయక వృత్తి నైపుణ్యం లేని అనర్హులకు చెరువులను కట్టబెట్టాడని ధ్వజమెత్తారు.. ఏకంగా ప్రభుత్వ ఉన్నత ఉత్తర్వులను (జీఓస్) సైతం ఫోర్జరీ చేసి, బోగస్ ప్రొసీడింగ్స్ తయారు చేసిన ఇలాంటి ఘోరమైన అవినీతి అధికారి వల్ల ఎంతోమంది నిజమైన ముదిరాజ్ బిడ్డలు ఆకలితో అలమటించారని, సొసైటీల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లకు పాపం పండి ఈ అవినీతి తిమింగలం ఇంటికి చేరిందని వారు ఎద్దేవా చేశారు. పేద మత్స్యకారుల ఆవేదనను, తాము అందించిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే స్పందించిన ప్రభుత్వంపై ముదిరాజ్ కులస్థులు ప్రశంసల వర్షం కురిపించారు. అక్రమార్కుడిని ఉపేక్షించకుండా, సస్పెన్షన్ వేటు వేసి ప్రభుత్వం తన నిజాయితీని, ప్రజాపక్షపాత వైఖరిని చాటుకుందని కొనియాడారు.. "శ్రమ నమ్ముకున్న ముదిరాజ్ బిడ్డలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ నిర్ణయంతో రుజువైంది" అని హర్షం వ్యక్తం చేశారు. విచారణను వేగవంతం చేసిన ఆ శాఖ ఉన్నతాధికారులకు, (కమిషనర్ కి) ముదిరాజ్ సమాజం తరపున శిరస్సు వంచి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు..

బోగస్ సభ్యత్వాలు పూర్తిగా రద్దు చేయాలి

సస్పెన్షన్ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, అవినీతి అధికారి జిల్లా అంతటా సృష్టించిన అన్ని నకిలీ జీవోలను, బోగస్ సభ్యత్వాలను తక్షణమే రద్దు చేసి స్క్రీనింగ్ కమిటీ ద్వారా నిజమైన మత్స్యకారులకే చెరువులపై పూర్తి హక్కులు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.. ప్రభుత్వ పత్రాలను ఫోర్జరీ చేసినందుకు అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమ ఆస్తులను జప్తు చేయాలని కోరారు. పేదల పొట్టకొట్టే అధికారులకు ఈ సస్పెన్షన్ ఒక బలమైన హెచ్చరిక కావాలని ముదిరాజ్ సంఘం స్పష్టం



చేసింది. ఈ విలేకరుల సమావేశంలో మన ముదిరాజు మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోప్పెర వెంకట నరసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు ప్రతానపు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పెర జానకి రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొమ్ము భాస్కర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు, మత్స్యశాఖ కన్వీనర్ బొమ్మకంటి సైదులు ముదిరాజ్, ఉపాధ్యక్షులు చింతనబోయిన సీతారాములు ముదిరాజ్, దంతాల కేశవులు ముదిరాజ్, గొడుగు నాగేశ్వరరావు ముదిరాజ్, బండారి శ్రీను ముదిరాజ్, కోశాధికారి ఓర వెంకటేశ్వర్లు ముదిరాజ్, కార్యదర్శులు పందుల ఉపేందర్ ముదిరాజ్, చామకూరి నాగేశ్వరరావు ముదిరాజ్, గోగుల శ్రీను ముదిరాజ్, నర్ల శేషయ్య ముదిరాజ్, కోమట్లగూడెం మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు బుడిగె వెంకటేశ్వర్లు ముదిరాజ్, అడపా ప్రవీణ్ ముదిరాజ్, వివిధ మండలాల ప్రతినిధులు, బాధిత మత్స్యకార సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సైలు, స్టేషన్ రైటర్లకు 12 రోజుల ప్రత్యేక శిక్షణ పూర్తి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎస్సైలు, స్టేషన్ రైటర్లకు కేసుల దర్యాప్తు, కోర్టు విధానాలపై నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పోలీస్ హెడ్క్వార్టర్స్లోని కాన్ఫరెన్స్ హాల్లో అక్టోబర్ 22న ప్రారంభమైన 12 రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు నవంబర్ 4న ముగిశాయి.ఈ శిక్షణలో భాగంగా కేసుల దర్యాప్తు విధానం, శాస్త్రీయ ఆధారాల సేకరణ, సాక్షుల విచారణ, వివిధ శాఖల నుంచి అవసరమైన ఆధారాల సేకరణ, చార్జిషీట్ల తయారీ, కోర్టులో సాక్షుల హాజరు, పటిష్టమైన ఆధారాలతో నేరస్థులకు శిక్షలు పడేలా కేసులను నిరూపించడం వంటి కీలక అంశాలపై శిక్షణ అందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ మాట్లాడుతూ, నాణ్యమైన దర్యాప్తు, పకడ్బందీగా ఆధారాల సేకరణ, సమర్థవంతమైన



ప్రాసిక్యూషన్ ద్వారా కేసులను పకడ్బందీగా నిరూపించేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారుల పనితీరు, దర్యాప్తులో చూపే ప్రతిభ, కేసుల పరిష్కారంలో సాధించే ఫలితాలను బట్టి ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు, రివార్డులు అందజేస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. దర్యాప్తులో ప్రతి అంశానికి ప్రాధాన్యతనిస్తూ, చట్టపరమైన



విధానాలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, సిసిఆర్బి ఏసీపీ డేవిడ్ రాజ్, సీసీఎస్ ఏసీపీ సదయ్య, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిసి ఆర్బి ఇన్స్పెక్టర్ దామోదర్ రెడ్డి తో పాటు ఇతర పోలీస్ అధికారులు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా

భీమవరం నుంచి ఢిల్లీ వరకు 63 ఏళ్ల మహిళ సాహసోపేత సైకిల్ యాత్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'నషా ముక్త్ భారత్' పిలుపుతో స్ఫూర్తి పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా, భీమవరానికి చెందిన 63 ఏళ్ల ఇందుపూరి విజయలక్ష్మి మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా భీమవరం నుంచి దేశ రాజధాని ఢిల్లీ వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ నెల 22వ తేదీన భీమవరంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ప్రారంభమైన ఆమె సైకిల్ యాత్రలో భాగంగా వరంగల్కు చేరుకోగా, వరంగల్ ఈగల్ టీమ్ డీఎస్పీ రమేష్, ఇన్స్పెక్టర్ రవికుమార్, మామునూరు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మట్టెవాడ ఇన్స్పెక్టర్ కర్ణాకర్, డ్రగ్ ఇన్వెస్టిగేషన్ సెల్ ఇన్స్పెక్టర్ సాయిరమణ ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో విద్యార్థులతో సమావేశమైన విజయలక్ష్మి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, యువత భవిష్యత్తుపై వాటి ప్రభావం, ఆరోగ్యపరంగా, సామాజికంగా ఎదురయ్యే సమస్యలను వివరించారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్కు అలవాటు పడటం వల్ల జీవితంలో విలువైన అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువత ఆరోగ్యంగా, లక్ష్యసాధనతో ముందుకు సాగినప్పుడే దేశ భవిష్యత్తు బలంగా ఉంటుందని పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు.అనంతరం మార్గమధ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను కలిసి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు.



తదుపరి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయలక్ష్మి తన సైకిల్ యాత్ర లక్ష్యాన్ని వివరించారు. డిసెంబర్ 10వ తేదీన ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి తన యాత్ర ఉద్దేశాన్ని వివరించాలని, మార్గమధ్యలో కనీసం ఒక లక్ష మంది విద్యార్థులను చైతన్య పర్చాలనే ఆకాంక్షను ఆమె వ్యక్తం చేశారు.విజయలక్ష్మి చేపట్టిన ఈ స్ఫూర్తిదాయక సామాజిక అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ అభినందించారు. అనంతరం జెండా ఊపి ఆమె తదుపరి సైకిల్ యాత్రను పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ , సి సి ఆర్ బి ఏసీపీ డేవిడ్ రాజ్, సిసిఎస్ ఏసీపీ సదయ్య, మామునూరు, మట్టెవాడ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, కర్ణాకర్, డ్రగ్ ఇన్వెస్టిగేషన్ సెల్ సీఐ సాయిరమణ తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి ఆర్ఎంఓకు వినతిపత్రం అందజేసిన

ఖీ వరంగల్ జిల్లా సమితి.

కోట్లాది రూపాయలతో భవనాలు నిర్మిస్తే సరిపోదు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించే బాధ్యత కూడా ప్రభుత్వానిదే.

జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.ఉత్తర తెలంగాణ లోనే అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రిగా పేరుగాంచిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నేడు అనేక సమస్యల కు నిలయంగా మారడం అత్యంత ఆందోళనకర మని అఖిల భారత యువజన సమాఖ్య (ఖీ) వరంగల్ జిల్లా సమితి అధ్యక్ష ప్రధానకార్యదర్శి మస్కా సుధీర్, ధర్మారపు సాంబ మూర్తి తీవ్రంగా విమర్శించారు.

బుధవారం ఖీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి, ముఖ్యంగా చిన్నపిల్లల వార్డులో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆర్ఎంఓ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితులు ఎంజీఎంలో నెలకొనడం బాధాకరం. చిల్డ్రన్స్ వార్డులో సరిపడా వైద్య పరికరాలు పూర్తిస్థాయిలో వెంటిలేటర్ సదుపాయాలు లేకపోవడం, అవసరమైన సమ యంలో చిన్నారులకు ఆక్సిజన్ అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్నారుల నుంచి రక్త నమూనాలు సేకరించినప్పటికీ మూడు రోజుల వరకు పరీక్షా నివేదికలు అందకపోవడం వల్ల వైద్య చికిత్సలో జాప్యం జరుగుతోందని, ఫలితంగా కొన్ని సందర్భాల్లో సీజనల్ వ్యాధులుగా భావించి చికిత్స అందించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

వైద్యం అందించాల్సిన వార్డులే అపరిశుభ్రతకు నిలయాలుగా మారితే పేద రోగులు ఎవరికి చెప్పుకోవాలి?చిన్నపిల్లల జనరల్ వార్డులో ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడం, పనిచేస్తున్న ఫ్యాన్లు కూడా శుభ్రతకు నోచుకోకపోవడం, చిన్నారులు ఉపయోగించే బాత్రూంలు పూర్తిగా దెబ్బతిన్న స్థితిలో ఉండటం ఆసుపత్రి నిర్వహణలోని లోపాలను తెలియజేస్తున్నాయని విమర్శించారు.

ఒకవైపు ప్రభుత్వం ఎల్ఎనో ప్రభావం నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు సూచిస్తుండగా, మరోవైపు ఆసుపత్రి బాత్రూంలలో కుళాయిలు సరిగా లేక నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు.

నూతన ఆసుపత్రుల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, ఇప్పటికే సేవలందిస్తున్న ఎంజీఎం ఆసుపత్రిలో కనీస వైద్య సదుపాయాలు, వైద్య పరికరాలు, పారిశుద్ధ్య నిర్వహణ కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడే పేద, మధ్యతరగతి కుటుంబాల చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని స్పష్టం చేశారు.చిల్డ్రన్స్ వార్డులో అవసరమైన ఇంక్యుబేటర్లు, వెంటిలేటర్లు, ఆక్సిజన్ పరికరాలను తక్షణమే పెంచాలి.చిన్నారు కు అవసరమైన వైద్య పరీక్షల నివేదికలు నిర్ణీత సమయంలో అందేలా ల్యాబ్ సేవలను మెరుగుపర చాలి.చిన్నపిల్లల జనరల్ వార్డులో ఫ్యాన్ల మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట కొత్త ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి.చిన్నారుల వార్డులోని బాత్రూంలను పూర్తిస్థాయిలో మరమ్మతు లు చేసి, నిరంతర నీటి సరఫరా కల్పించాలి.ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలి.పారిశుద్ధ్య విభాగం పనితీరుపై సమగ్ర విచారణ జరిపి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ ఆసుపత్రులు పేదల ప్రాణాలకు భరోసాగా ఉండాలి తప్ప, నిర్లక్ష్యానికి నిలయాలుగా మారకూడదు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని, తక్షణమే సమస్యలను పరిష్కరించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఖీ వరంగల్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ప్రజలను యువతను సమీకరించి ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించింది.

ఎంపీటీసీ, జడ్పీటీసి ఎన్నికలకు సర్వం సిద్ధం

రిటర్నింగ్ అధికారి వేణుగోపాలరావు



ప్రజలకి చేరువ న్యూస్, దోర్నాల, నవంబర్ 04:
పెద్ద దోర్నాల మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సిబ్బందిని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిద్ధం చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి వేణుగోపాలరావు ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల కోసం సిబ్బందికి బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు తదితర ఎన్నికల సామగ్రిని అందజేశారు. ఎన్నికల సామగ్రిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని, నీరు తగలకుండా, సిరా మరకలు పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణలో రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉండకుండా, ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఓటరు బ్యాలెట్ పత్రంపై ఓటు వేసిన అనంతరం దానిని ఏ విధంగా మడత పెట్టి బ్యాలెట్ బాక్సులో వేయాలనే విషయంపై ఓటర్లకు స్పష్టంగా వివరించాలని సిబ్బందికి సూచించారు. ఓటు వేసే విధానం, బ్యాలెట్ పత్రాన్ని మడత పెట్టే పద్ధతిపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని వేణుగోపాలరావు సూచించారు. ఎన్నికల నిర్వహణకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

మున్సిపల్ చైర్మన్‌గా వక్కలగడ్డ మల్లికార్జున ఘన విజయం..

తర్లుపాడు ఆర్యవైశ్య సంఘం అభినందనలు



ప్రజలకి చేరువ న్యూస్,తర్లుపాడు, నవంబర్ 04:మార్కాపురం పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వక్కలగడ్డ మల్లికార్జునకు తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ కస్సెట్టి వెంకట రవికుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కాపురం పట్టణంలో మున్సిపల్ చైర్మన్‌గా వక్కలగడ్డ మల్లికార్జున తనదైన గుర్తింపును నిలబెట్టుకోవడం ఎంతో ఆనందకరమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సమాజానికి చెందిన పెద్దాయన ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.మార్కాపురం జిల్లాలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ, “నేనున్నాను.. మన ఆర్యవైశ్యులకు” అనే నినాదంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి, సమాజంలోని ప్రతి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.
వక్కలగడ్డ మల్లికార్జున భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు, ఆర్యవైశ్య సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి అభినందనలు తెలియజేశారు.

ప్రశాంత వాతావరణంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు

-- తుఫాను కష్టాలను అధిగమిస్తూ సకల ఏర్పాట్లు చేసాం
-- జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు.

ప్రజలకి చేరువ న్యూస్, ఒంగోలు బ్యూరో,నవంబర్ 04:
ప్రకాశం జిల్లాలో ముగిసిన పురపాలక ఎన్నికల లెక్కింపు విజయవంతంగా పూర్తయిందని, గురువారం జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు తెలిపారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి లతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో పటిష్టమైన ఎలక్షన్ బందోబస్తు మరియు ఇటీవల వీచిన 'మురసు' తుఫాను ప్రభావం-సహాయక చర్యల వివరాలను కలెక్టర్ సమగ్రంగా వెల్లడించారు.

పురపాలక ఎన్నికల లెక్కింపు పూర్తి -- విజేతల ప్రకటన
జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చీమకుర్తి, అద్దంకి మున్సిపాలిటీలలో పోలింగ్ మరియు లెక్కింపు ప్రక్రియను విజయవంతంగా ముగించి అభ్యర్థులను విజేతలుగా డిక్లేర్ చేశామని కలెక్టర్ వివరించారు. ఒంగోలులో వార్డుల సంఖ్య ఎక్కువగా ఉండటం మరియు తుఫాన్ ప్రభావం వల్ల లెక్కింపు కొంత ఆలస్యమైనప్పటికీ, ఈ రోజుతో ఈ ప్రక్రియ పూర్తిగా ముగిసిందని తెలిపారు.

గ్రామీణ పోలింగ్ -- పటిష్ట ఏర్పాట్లు
?పురపాలక సమరం ముగియడంతో ఇప్పుడు గ్రామీణ ఎన్నికలపై దృష్టి సారించామని, గురువారం ఉదయం నుంచే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమవుతుందని కలెక్టర్ ప్రకటించారు. ఏకగ్రీవమైన స్థానాలుపోను మిగిలిన అన్ని జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ?పోలింగ్ నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేశామని, ఇందుకోసం కేటాయించిన
సిబ్బంది ఇప్పటికే మండల హెడ్‌క్వార్టర్స్ నుంచి పోలింగ్ సామగ్రి తీసుకొని తమ కేటాయించిన స్థానాలకు చేరుకున్నారని వెల్లడించారు. మైక్రో అబ్జర్వర్లు గురువారం ఉదయమే తమ బాధ్యతలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.సమస్యాత్మక కేంద్రాల్లో లైవ్ స్ట్రీమింగ్ -- అల్లరి మూకలపై కఠిన చర్యలు
?పోలింగ్ స్టేషన్లలో సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ మరియు సాధారణ కేంద్రాలుగా వర్గీకరించి తగిన ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వివరించారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం (లైవ్ స్ట్రీమింగ్) ఏర్పాటు చేశామని తెలిపారు. సాధారణ పోలింగ్ కేంద్రాల్లో కూడా ట్రిపుల్ ఐటీ విద్యార్థుల భాగస్వామ్యంతో లాప్‌టాప్‌లు,గ్రామీణ ప్రజలందరూ ఎలాంటి భయాందోళనలు లేకుండా సామరస్యంగా వచ్చి ఓటు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వాతావరణాన్ని చెడగొట్టాలని చూసే అల్లరి మూకలు, మిస్‌క్రియెంట్స్‌పై చాలా తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
'మురసు' తుఫాను నష్టం -- యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు
'మురసు' తుఫాను ప్రభావంపై కలెక్టర్ మాట్లాడుతూ, ఈదురుగాలులు వీచడం వల్ల పంటల కంటే ఎక్కువగా చెట్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని తెలిపారు.

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపీఎస్



ప్రజలకి చేరువ న్యూస్, మార్కాపురం బ్యూరో, నవంబర్ 04:
మార్కాపురం జిల్లాలో నవంబర్ 5న నిర్వహించనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం అయినదని జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపీఎస్ తెలియచేశారు.
ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఫ్లైకింగ్ ఫోర్స్‌లను,స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేయడం అయినదని, జిల్లా మరియు అంతర్ జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నగదు, మద్యం అక్రమ రవాణాపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. పోలింగ్ సామగ్రి, ఎన్నికల సిబ్బందికి పోలీస్ భద్రత కల్పించడంతో పాటు పోలింగ్ కేంద్రాలను హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్, సాధారణ కేంద్రాలుగా వర్గీకరించి తగిన భద్రతా చర్యలు చేపట్టడం అయినదని తెలిపారు.
పోలింగ్ కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయడం అయినదని, పోలీస్ సిబ్బంది మధ్య సమన్వయం కోసం వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులో ఉంచడం అయినదని తెలియచేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యాలెట్ బాక్సుల తరలింపు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద రెండు అంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడం అయినదని తెలిపారు.
ఎన్నికల ప్రచార గడువు ముగిసినందున ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని ఎస్పీ తెలియచేశారు.
ప్రజలు, రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నిబంధనలు, ఎన్నికల ప్రవర్తనా ఎం సి సి నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, పోలీస్ యాక్ట్--30, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్--163 నిబంధనలను ఉల్లంఘించరాదని సూచించారు. గుంపులుగా గుమిగూడడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం, సోషల్ మీడియాలో తప్పుడు మరియు విద్వేషపూరిత ప్రచారాలు చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలియచేశారు. ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

జిల్లా పోలీస్ ఎన్నికల కంట్రోల్ రూమ్: 9121104783

ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

సాయంత్రం 4లోపే ఇంటికి వెళ్లండి..

ఐటీ ఉద్యోగులకు సూచన!

హైదరాబాద్: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉద్యోగులు, వాహనదారులకు ప్రయాణ ఇబ్బందులు తలెత్తకుండా ఐటీ కంపెనీలు, ఇతర సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గురువారం వరకు ఐటీ సంస్థలు దశలవారీగా ముందస్తు లాగ్‌ఔట్స్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచే ఉద్యోగులను విడతలవారీగా విధుల నుంచి పంపించాలని, వీలైనంత వరకు సాయంత్రం 4 గంటల్లోపే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రహదారులపై తీవ్ర రద్దీ ఏర్పడే ప్రమాదం ఉందని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

ఏపీలో గెలిచిన మేయర్లు, చైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మేయర్లుచైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకార తేదిని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈనెల 23న రాష్ట్రంలోని 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీల్లో గెలుపొందిన మేయర్లు, చైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం చేయాలని స్పష్టం చేసింది.ఈ ఎన్నికల్లో కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడిగా కలిసి పోటీ చేయడంతో రాష్ట్రంలోని మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. 12 కార్పొరేషన్ల స్థానాలను, 83 మున్సి పాలిటీలను కూటమి అభ్యర్థులు గెలుపొందారు. వైసీపీ మూడు స్థానాలతో సరిపెట్టుకుంది. విజయవాడలో జనసేన అభ్యర్థి వంగవీటి రాధా, విశాఖపట్నంలో టీడీపీ అభ్యర్థి శ్రావణి అత్యధిక మెజారిటీ గెలుపొందారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సుప్రీంకోర్టు ఆదేశాలు కచ్చితంగా పాటించాలి: వైఎస్సార్‌సీపీ

తాడేపల్లి: రాష్ట్రంలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, వెబ్ కాస్టింగ్, అభ్యర్థులకు, పోలింగ్ కేంద్రాలకు తగిన భద్రత ఏర్పాటు చేయాలని వైఎస్సార్సీపీ ఎన్నికల కమిషన్‌ను కోరింది. అలాగే పోలింగ్ వేళ వైఎస్సార్సీపీ నేతల అక్రమ అరెస్టులు, గృహనిర్భంధాలు అడ్డుకోవాలని విజధప్తి చేసింది. దీంతో పాటు మున్సిపల్ ఎన్నికల సీసీటీవీ ఫుటేజ్, బ్యాలెట్ పత్రాల్ని నిబంధనల ప్రకారం భద్రపరచాలని కూడా కోరింది. ఈ మేరకు పార్టీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఎస్ఈసీకి వేర్వేరు లేఖలు రాశారు. వీటి కాపీల్ని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా పంపారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సమయంలో అయినా సుప్రీంకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఎస్ఈసీని వైఎస్సార్సీపీ అభ్యర్థించింది. ప్రతి పోలింగ్ కేంద్రంలో, పోలింగ్ ప్రాంగణం లోపల, చుట్టుపక్కల తగిన కవరేజీతో నిరంతర సీసీటీవీ నిఘా లేదా వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేసి, సుప్రీంకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని కోరింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో, ముఖ్యంగా అత్యంత సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా, బ్యాకప్ రికార్డింగ్ సదుపాయాలతో అంతరాయం లేని ప్రత్యక్ష వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలని తెలిపింది.

పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థి, పోలింగ్ ఏజెంట్, ఓటరుకు తగిన పోలీసు రక్షణ కల్పించాలని, ఎలాంటి బెదిరింపులు లేదా జోక్యం లేకుండా పోలింగ్ కేంద్రాల్లోకి స్వేచ్ఛగా ప్రవేశించేలా చూడాలని కోరింది. రాజకీయ కక్షతో అరెస్టులు, తప్పుడు కేసులు, అనవసరమైన బైండోవర్ చర్యలు, పోలీసుల బెదిరింపులను అరికట్టాలని విజ్ఞప్తి చేసింది. ప్రతిపక్ష అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు ఎన్నికల్లో పాల్గొనకుండా అడ్డుకోకుండా చూడాలని కోరింది. అలాగే నవంబర్ 1న జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో నిఘా, భద్రతా ఏర్పాట్లలో జరిగిన వైఫల్యాలపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులైన అధికారులను గుర్తించి, తీసుకున్న చర్యలతో కూడిన నివేదిక సమర్పించాలని కోరింది.

ఎన్నికల వేళ వైఎస్సార్సీపీ నేతల అక్రమ నిర్బంధాలు అడ్డుకోవాలి
అలాగే ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీ నాయకుల అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు, పోలీసుల బెదిరింపులను అరికట్టేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలని ఎస్ఈసీకి విజ్ఞప్తి చేసింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో పోలీసు యంత్రాంగం దుర్వినియోగంపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అదే అప్రజాస్వామిక విధానాలు ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సమయంలో కూడా కొనసాగుతున్నాయని తెలిపింది. వైఎస్సార్ కడప జిల్లా పరిధిలోని పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని, వారిపై బైండోవర్ చర్యలు, ఇతర కేసులు నమోదు చేసి లక్ష్యంగా చేసుకుంటున్నారని, వీటిపై స్థానిక ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రశ్నిస్తే వదిలేస్తామని చెప్పి, ఇంకా నిర్బంధంలోనే ఉంచారన్నారు. కాబట్టి పోలీసులు అక్రమంగా నిర్బంధించిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఎస్ఈసీని కోరింది.

కడప జిల్లా వేల్పులలో అక్రమాల్ని అడ్డుకోవాలి
అలాగే ఎంపీటీసీ ఎన్నికల వేళ వైఎస్సార్ కడప జిల్లా, వేముల మండలంలోని పోలింగ్ కేంద్రాలు 156, 157లో ఎంపీపీ యూపీ పాఠశాల చుట్టూ రాళ్ల కుప్పలు పోయడం,
వైఎస్సార్సీపీ మండల పరిశీలకుడు ఎల్.రామలింగారెడ్డికి ప్రాణహాని ఉన్న నేపథ్యంలో ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని ఎస్ఈసీని వైఎస్సార్సీపీ కోరింది. అలాగే రామలింగారెడ్డి ఎస్ఈసీకి చేసిన ఫిర్యాదు కాపీని కూడా ఈ లేఖకు జత చేశారు.

నాన్నగారి ఆశయాలు నెరవేరుస్తా

విజయవాడ, విజయవాడ కార్పొరేషన్ పరిధిలో జనసేన పార్టీ తరఫున మేయర్ అభ్యర్థిగా విజయం దక్కించుకున్న వంగవీటి రంగా వారసుడు వంగవీటి రాధాకృష్ణ.. తాజాగా మీడియా ముందుకు వచ్చారు. దీఎ: +ఘతీబఱఘ వీవఽఱఘ । 4 చీశీజ 2026 5:00 ూవీ శ్రాష్ట్రుతీవ: నాన్నగారి ఆశయాలు నెరవేరుస్తా: రాధా ఫస్ట్ స్పీచ్ విజయవాడ కార్పొరేషన్ పరిధిలో జనసేన పార్టీ తరఫున మేయర్ అభ్యర్థిగా విజయం దక్కించుకున్న వంగవీటి రంగా వారసుడు వంగవీటి రాధాకృష్ణ.. తాజాగా మీడియా ముందుకు వచ్చారు. ఈ ఎన్నికల్లో విజయవాడలో 52 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అయినప్పటికీ.. రాధాకు లక్షా 35 వేల ఓట్ల మెజారిటీ దక్కింది. వాస్తవానికి పోటీ కూడా తీవ్రంగానే సాగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా దిగిన మాజీ ఐపీఎస్ ఏబీవీ గట్టి పోటీ ఇస్తారని అనుకున్నారు. ఇక వైసీపీ తరఫున మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి సైతం గట్టి పోటీనే ఇచ్చారు. అయినప్పటికీ.. ప్రజలు మాత్రం రంగా వారసుడి వెంటే నిలిచినట్టు స్పష్టం అయింది. అదేసమయంలో కులాల కు, సామాజిక వర్గ పోరుకు భిన్నంగా కూడా ఈఎన్నికలు ప్రభావం చూపాయి. ఈ నేపథ్యంలో రాధా మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి రంగా ఆశీస్సులతోనే ఈ విజయం దక్కిందని భావిస్తున్నట్టు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు తనకు అన్ని విధాలా సహకారం అందించారని.. ప్రతి ఒక్కరూ సహకరించారని తెలిపారు. విజయవాడ నగరంతోనే తమ కుటుంబ రాజకీయాలు ప్రారంభమయ్యాయన్నారు. తన తండ్రి, తాను కూడా విజయవాడ నగర ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నామన్న రాధా.. తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేసమయంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. ఈ విషయం ప్రజలదేనని వ్యాఖ్యానించారు. రంగా అభిమానులు, రాధా-రంగా మిత్రమండలి కూడా ఈ విజయానికి ఎంతో కృషి చేసినట్టు రాధా చెప్పారు. నగరంలో అనేక సమస్యలు ఉన్నాయని.. వాటిని



పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. సుదీర్ఘ విరామం.. రాధాకు సుదీర్ఘ విరామం తర్వాత.. ఈ విజయం దక్కడం గమనార్హం. 2004లో తొలిసారి విజయవాడ తూర్పు నుంచి ఆయన పోటీ చేసి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత.. పలు పార్టీలు మారి పోటీ చేసినా ఆయన విజయం దక్కించుకోలేదు. గత ఎన్నికల్లో అసలు టికెట్ కూడా దక్కలేదు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం దక్కించుకోవడంతో రంగా అభిమానులు.. పాతతరం నాయకులు కూడా రాధాను అభినందిస్తున్నారు.

పాపం షర్మిల.. ఇంత హర్ట్ అవుతారనుకోలేదా ..?

ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.. వైఎస్ షర్మిల తాజాగా జరిగిన స్థానిక ఎన్నికల విషయంలో తీవ్రంగానే హర్ట్ అయి నట్టు ఉన్నారు. కాంగ్రెస్ తరఫున అభ్యర్థులు పోటీ చేసినా.. ఒకటి రెండు చోట్ల కూడా.. గెలుపు గుర్రం ఎక్కుతారని అనుకున్నా.. అందరూ చతికిల పడ్డారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఒకచోట మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి 240 ఓట్లు తెచ్చుకున్నారు. మరో చోట 20 నుంచి 50 ఓట్ల మధ్య మాత్రమే దక్కాయి. ఈ పరిణామాలు సహజంగానే జీర్ణించుకోలేక పోయారు షర్మిల. దీంతో కూటమి సర్కారుపై తీవ్రస్థాయిలో ఆక్రోశించారు. "ఓట్లు మీరే వేసుకున్నారు.. గెలుపు మీదేనని ప్రకటించు కున్నారు. ఇంకా ప్రజలతో, ప్రజాస్వామ్యంతో పనేంటి ? ఎన్నికల్లో పారదర్శకత అనేదానికి విలువేంటి ? స్వేచ్ఛ, నిష్పక్షపాతం అనేదానికి అర్థం ఏంటి ?" అని ఎక్స్‌లో సుదీర్ఘపోస్టు పెట్టారు. అంతేకాదు.. ఇది ప్రజా తీర్పు కాదని తేల్చేశారు. కూటమి పార్టీల నిజమైన జయభేరి కాదని,. ప్రజల గొంతు నొక్కి, ప్రతిపక్షాలను అణచివేసి, సాధించిన బలవంతపు గెలుపగా షర్మిల అభివర్ణించారు. ూఎజవతీఅంవఎవత్ షర్మిల చేసిందేంటి? వాస్తవానికి ఇప్పుడు కూటమిపై విమర్శలు చేస్తున్న షర్మిల.. కీలక ఎన్నికల సమయంలో ఏం చేశారన్నది ప్రశ్న. ఎన్నికల వేళ కుమార్తె వివాహం ఉందన్న కారణంగా.. అసలు అభ్యర్థుల ఎంపికపైనే ఆమె దృష్టి పెట్టలేదు. అంతేకాదు.. అసలు ఈ విషయంతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నట్టుగానే ఆమె వ్యవహరించారు. కనీసం క్షేత్ర స్థాయిలో కూటమి బలాబలాలు ఎలా ఉన్నాయి? కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న మద్దతు ఎంత? ఎవరిని నిలిపితే.. గెలుస్తారు? అనే ముఖ్యమైన నాలుగు పాయింట్లను కూడా ఆమె పట్టించుకోలేక పోవడం గమనార్హం. ఎవరికి వారే.. షర్మిల దాదాపు కాడి పడేయడంతో క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు కూడా ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిం చారు. ఎక్కడికక్కడ నాయకులు ఇష్టానుసారంగానే వ్యవహరించారు. ప్రజలను కలుసుకున్నది.. వారిని తమ వైపు తిప్పుకొన్నది కూడా లేదు. దీంతో కాంగ్రెస్‌కు-ప్రజలకు మధ్య దూరం పెరిగిపోయింది. మరోవైపు.. కీలక ఎన్నికల సమయంలోనే సోదరుడు జగన్‌తో జగడం పెట్టుకోవడం.. బెంగళూరు ప్యాలెస్‌ను తన కుమార్తె వివాహానికి ఇవ్వడం లేదన్న విషయాన్ని భారీ ఎత్తున హైలెట్ చేయడంతో ఇది కూడా.. షర్మిల రాజకీయాలపై మరకలు పడేలా చేసిందన్న వాదన



ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రజలు పూర్తిగా కాంగ్రెస్‌ను మరిచిపోయారు. ఇలా సంస్థాగతంగా, వ్యక్తిగతంగా అనేక లోపాలు పెట్టుకుని.. వాటిని సరిచేసుకునేందుకు కూడా దృష్టి పెట్టని షర్మిల.. ఇప్పుడు ప్రజలు ఇచ్చిన తీర్పునకు పెడార్థాలు తీయడంలో ఔచిత్యం ఏంటన్నది కూటమిలోని కొందరు నాయకులు అడుగుతున్న ప్రశ్న. ముందు సొంత ఇంటిని చక్క బెట్టుకుని ప్రజల మెప్పు పొందాలని కొందరు సూచిస్తున్నారు.

నియంతలు ట్రంప్, నెతన్యాహు ఔట్ అట.. 'సీజేపీ' నేతలు హ్యాపీ..


: నియంతలు ట్రంప్, నెతన్యాహు ఔట్ అట.. 'సీజేపీ' నేతలు హ్యాపీ.. టార్గెట్ మోడీయేనా? ప్రపంచ చరిత్ర చూస్తే నియంతలు ప్రజలను పీడించారు.. పక్కదేశాలపైకి యుద్ధాలకు వెళ్లారు. అక్కడి ప్రజల ఉసురు తీశారు. చివరకు నియంతలపై తిరుగుబాటుతో .. అన్ని దేశాలు ఏకమై వీరికి చరమగీతం పాడాయి.. నియంతల అంతం భీతావాహంగానే సాగింది. ఇప్పుడే ఇదే చరిత్రను కాక్రోచ్ జనతా పార్టీ నేతలు తెరపైకి తీసుకొచ్చారు. దానికి రెండు కారణాలున్నాయి.. ఇటీవల జరిగిన రెండు ఎన్నికల్లో యుద్ధోన్మాద ప్రధానులు, అధ్యక్షుడికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారు. వారికి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. ముందుగా ప్రపంచంలోనే అత్యంత యుద్ధోన్మాద ప్రధానిగా పేరు తెచ్చుకున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహుకు ఇజ్రాయెల్ ప్రజలు మెజార్టీ ఇవ్వకుండా హంగ్ ను ఆ దేశంలో ఏర్పరిచారు. ఇక అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికల్లో యుద్ధాలు, ఆంక్షలు, వీసాలు, సహా ప్రపంచ దేశాలను అతలాకుతలం చేస్తున్న ట్రంప్ కు సొంత ప్రజలే చెక్ పెట్టి ఓడించారు. ప్రపంచ దేశాల్లో తాము చెప్పిందే వినాలని.. తాము చేసిందే యుద్ధమంటూ ముందుకెళ్లిన ట్రంప్, నెతన్యాహులకు తగిలిన ఈ ఎదురుదెబ్బలను హైలెట్ చేసింది కాక్రోజ్ జనతా పార్టీ. ఆ పార్టీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్ చేసిన వేర్వేరు ట్వీట్లు వైరల్ అయ్యాయి. 2010 తర్వాత ప్రపంచంలో నియంతలు వచ్చారని.. నియంతృత్వం పెరిగి ప్రజాస్వామ్యం పురోగమించిందని సీజేపీ నేతలు వ్యాఖ్యానించారు. అయితే వారు సంస్థల కన్నా తామే గొప్పవారమంటూ విర్రవీగుతూ ప్రపంచంపై ఆధిపత్యాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య సంస్థల పతనం.. హక్కుల అణిచివేత, యుద్ధాలు, ఆర్థిక అస్థిరత చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. ూఎజవతీఅంవఎవత్ కానీ ఇప్పుడు ట్రెండ్ మారుతోందని సీజేపీ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. బలవంతుడని చెప్పుకునే వ్యక్తుల చేతుల్లో అధికారంతో దేశం బలపడదని ప్రజలు గ్రహించి ఇప్పుడు వ్యతిరేకంగా తీర్పులు ఇస్తున్నారని పేర్కొన్నారు.



నిరంకుశ ధోరణితో ముందుకెళ్లిన ట్రంప్ అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికల్లో పట్టుకోల్పోయారు. ఇక నెతన్యాహుకు మెజార్టీ రాక ప్రధాని పదవికి దూరమయ్యారు. దీంతో సీజేపీ నేతలు పరోక్షంగా మోడీ టార్గెట్ గానే ఈ ట్వీట్లు చేసినట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. మరి ట్రంప్, నెతన్యాహులాగానే మోడీకి జరుగుతుందా? సీజేపీ నేతల కోరిక నెరవేరుతుందా? అన్నది వేచిచూడాలి.

భారతీయులతో పెట్టుకున్నాడు.. ట్రంప్ అనుభవిస్తున్నాడు..

భారతీయులతో పెట్టుకున్నాడు.. ట్రంప్ అనుభవిస్తున్నాడు.. నువ్వు ఎవరితోనైనా పెట్టుకో కానీ.. 'బాల్య మిత్రులు' ఉన్నోడితో మాత్రం పెట్టుకోకు అని అదేదో సినిమాలో 'వేణుమాధవ్' ఓ పాపులర్ డైలాగ్ వదులుతాడు. ఇప్పుడు ఈ డైలాగ్ మన ట్రంప్ తాతకు సరిగ్గా సూట్ అవుతుంది. ఎందుకంటే ఆయన పెట్టుకోకూడని వారితో పెట్టుకున్నాడు. ఇప్పుడు అనుభవిస్తున్నాడు. ఏకంగా 30 ఏళ్లుగా రిపబ్లికన్ల కంచుకోటల్లో కూడా ట్రంప్ పార్టీ ఓడిపోయి తగిన గుణపాఠాన్ని పొందింది. దీనంతటికి కారణం ట్రంప్ వెర్రితలలతో వేసిన అడుగులు.. అహంకారపు చేష్టలు.. మాటలు.. అందుకే ఇప్పుడు అనుభవించేస్తున్నాడు.. అమెరికా మిడ్ టర్మ్ ఎన్నికలు ట్రంప్ తాతకు కర్రుకాల్చి వాతపెట్టారు. ఈ ఫలితాలు రిపబ్లికన్ పార్టీకి ఒక కీలకమైన సందేశాన్ని పంపాయి. ముఖ్యంగా భారతీయులపై అమెరికాలో పెరుగుతున్న వ్యతిరేకత.. హెచ్1బీ వీసాల విషయంలో కొందరు మాగా మద్దతుదారులు చేస్తున్న విద్వేషపూరిత వ్యాఖ్యలు, చేష్టలు ట్రంప్ పార్టీకి రాజకీయంగా తీవ్ర నష్టం కలిగించాయని ఈ ఎన్నికలతో నిరూపితమైంది. 'హౌడీ మోడీ' అంటూ గత సారి ట్రంప్ కు మద్దతుగా ఏకంగా భారత ప్రధాని ప్రచారం చేసి ఆయనకు బాసటగా నిలిచారు. అప్పుడు భారతీయ అమెరికన్లు అంతా ట్రంప్ వెంట నడిచి గెలిపించారు. కానీ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక పూర్తిగా మారిపోయాడు. అసలు పాత ట్రంప్ కు కొత్త ట్రంప్ కు తేడానే లేదు. మన శత్రుదేశం పాకిస్తాన్ తో కలవడం.. భారత్ పై 100 శాతం టారిఫ్ లు.. అమెరికాలోని



భారతీయులపై వీసా సమస్యలు, హెచ్1బీ ఆంక్షలు సహా ఎన్నారైలను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాడు. భారతీయులపై ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చాక వివక్ష, జాత్యహంకార వ్యాఖ్యలు, భారత్ పై వ్యతిరేక ధోరణి విపరీతంగా పెరిగాయి. అవే ఇప్పుడు ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీని చావు దెబ్బ తీశాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాను భారతీయులు ఎప్పుడూ దోచుకోలేదు.



ఒక్కసారిగా పెరిగిన గోల్డ్, సిల్వర్ ధరలు.. ఎంతో తెలిస్తే

శుక్రవారం బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. డిమాండ్ పెరగడంతో పాటు డాలర్ బలహీనపడటంతో ధరలు అమాంతం పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశంలో శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1,140 మేర పెరిగి రూ.1,36,200కు చేరింది. 22 క్యారెట్ గోల్డ్ ధర కూడా సుమారు వెయ్యి మేర పెరిగి రూ.1,24,850కు చేరుకుంది. వెండి ధర కూడా జోరందుకుంది. నిన్నటితో పోలిస్తే నేడు కిలో వెండి ధర ఏకంగా రూ.4 వేల మేర పెరిగి రూ.2,42,000కు చేరింది
నగరాల వారీగా చూస్తే చెన్నైలో 24 క్యారెట్ బంగారం స్పాట్ రేటు రేటు అత్యధికంగా రూ.1,37,240గా ఉంది. ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో రూ.1,36,200గా ఉంది. ఇక చెన్నైలో 22 క్యారెట్ స్పాట్ 10 గ్రాముల గోల్డ్ రేటు 1,25,800గా ఉంటే, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ వంటి నగరాల్లో రూ.1,24,850గా ఉంది. చెన్నైలో కిలో వెండి రేటు రూ.2.6 లక్షలకు చేరింది. ముంబై, బెంగళూరులో నగరాల్లో రూ.2.42 లక్షలుగా, హైదరాబాద్‌లో రూ.2.60 లక్షలుగా ఉంది.
ఇక బంగారం ఫ్యూచర్స్ (ఏప్రిల్) ధర రూ.721 మేర పెరిగి రూ.1,40,424కు చేరుకుంది. కిలో వెండి ఫ్యూచర్స్ (మార్చ్) ధరలు కూడా భారీగా పెరిగాయి. ఒకానొక దశలో దాదాపు 7 వేల మేర పెరిగి రూ. 2,43,443ల గరిష‌స్థాయిని తాకింది. ప్రస్తుతం రూ.2,39,041 వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే ఇది దాదాపు రూ. 3 వేలు ఎక్కువ.

మార్చి వరకూ వర్క్‌ఫ్రమ్ హోమ్..

భారత్‌లోని హెచ్-1బీ ఉద్యోగులకు అమెజాన్ అనుమతి



వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్స్‌లో జాప్యం కారణంగా భారత్‌లో ఉండిపోయిన తమ హెచ్-1బీ ఉద్యోగులు అమెజాన్ గుడ్ న్యూస్ చెప్పింది. మార్చి వరకూ వారికి వర్క్ ఫ్రమ్ హోమ్‌ను అనుమతిస్తున్నట్టు తెలిపింది. ఉద్యోగులు ఆఫీసుకు తప్పనిసరిగా రావాలని మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు స్పష్టం చేసిన తరుణంలో అమెజాన్ ఈ నిర?యం తీసుకోవడం గమనార్హం
జాతీయ మీడియా కథనాల ప్రకారం, అంతర్గత ప్రకటనలో అమెజాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. డిసెంబర్ 13 మొదలు భారత్‌లో వీసా అపాయింట్‌మెంట్ రీషెడ్యూలింగ్ కోసం వేచి చూస్తున్న హెచ్-1బీ వీసాదారులను వర్క్ ఫ్రమ్ హోమ్‌కు అనుమతిస్తున్నట్టు తెలిపింది. మార్చి 2 వరకూ వారికి ఈ వెసులుబాటు ఉంటుందని తెలిపింది.
అయితే.. వారి కార్యకలాపాలపై కొన్ని పరిమితులు కూడా విధించింది అమెజాన్. కస్టమర్లతో చర్చలు, కోడింగ్, వ్యూహాత్మక నిర?యాలు ఏవీ తీసుకోవడానికి వీల్లేదని తెలిపింది. కోడింగ్‌కు సంబంధించి సమస్యల పరిష్కారం, టెస్టింగ్ వంటివి చేపట్టేందుకు వారికి అనుమతి లేదు. అంతేకాకుండా, భారత్‌లో ఉన్న సమయంలో వారెవరూ ఇక్కడి అమెజాన్ సంస్థలకు వెళ్లకూడదు. ఇక మార్చి 2 తరువాత వీసా అపాయింట్‌మెంట్స్ ఉన్న వారిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. హెచ్-1బీ వీసా విధానానికి ట్రంప్ ప్రభుత్వం భారీ మార్పులు చేయడంతో అనేక అమెరికా సంస్థలు ఇక్కట్ల పాలవుతున్నాయి. వీసా జారీకి ముందు అభ్యర్థుల సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వీసా రెన్యూవల్స్‌కు సంబంధించిన అపాయింట్‌మెంట్ డేట్స్ జూన్ వరకూ వాయిదాపడ్డాయి. దీంతో, అమెరికాను వీడొద్దంటూ గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు తమ హెచ్-1బీ వీసా ఉద్యోగులకు సూచించాయి.

నెయ్యిని రోజూ ఉదయాన్నే పరగడుపునే తింటే కలిగే అదుతేమైన లాభాలు ఇవే..!



ఎ పాలతో తయారు చేసే పదార్థాల్లో నెయ్యి కూడా ఒకటి. నెయ్యి మన ఆహారానికి చక్కటి రుచిని అందిస్తుంది. నెయ్యితో మనం అనేక తీపి వంటకాలను తయారు చేసుకుని తింటూ ఉంటాం. నెయ్యితో చేసే వంటకాలను అందరూ ఇష్టపడతారని చెప్పవచ్చు. నెయ్యిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఆయుర్వేదంలో నెయ్యిని అనేక చికిత్సల్లో ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఆహారంతో కలిపి నెయ్యిని తీసుకోవడానికి బదులుగా నెయ్యిని ఉదయం పూట తీసుకోవడం వల్ల మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. మన ఉదయాన్ని నెయ్యితో ప్రారంభించడం వల్ల మన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాల గురించి వారు వివరిస్తున్నారు.
జీర? వ్యవస్థకు..
నెయ్యిని తీసుకోవడం వల్ల జీర?క్రియ మెరుగుపడుతుంది. జీర?శయాంతర ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రేగు కదలికలు మెరుగుపడతాయి. దీంతో ఆహారం సులభంగా జీర?మవుతుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది దాని యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాల వల్ల పేగు ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నెయ్యిలో శోథ నిరోధక లక్షణాలు కూడా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల వాపులు, నొప్పులు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. నెయ్యిని తీసుకోవడం వల్ల విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి పోషకాలను మన శరీరం ఎక్కువగా గ్రహించుకుంటుంది. దీంతో శరీరంలో ఆయా విటమిన్ల లోపం లేకుండా ఉంటుంది.
మెదడు పనితీరుకు..
నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో, జ్ఞాపకశక్తిని పెంచడంలో, ఏకాగ్రతను పెంచడంలో కూడా నెయ్యి మనకు సహాయపడుతుంది. నెయ్యిని తీసుకోవడం వల్ల శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అంతేకాకుండా దీనిలో ఉండే కొవ్వులు, విటమిన్లు చర్మం, జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నెయ్యిని ఉదయం పూట తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. నెయ్యిని తీసుకోవడం వల్ల గుండె, ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



వంటల్లో ఉపయోగించే వివిధ పదార్థాల్లో వెల్లుల్లి ఒకటి. దీనిని ఎంతో కాలంగా మనం వంటల్లో వాడుతున్నాం. వెల్లుల్లిని వంటలల్లో వేయడం వల్ల వంటల రుచి పెరుగుతుంది. అంతేకాకుండా మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే క్రియాశీలక పదార్థం ఉంటుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవలి అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. లిపిడ్ ప్రొఫైల్స్, గ్లైసెమిక్ ఇండెక్స్, రక్తపోటు, ఆక్సీకరణ ఒత్తిడి వంటి వాటిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో వెల్లుల్లి మనకు ఎంతో దోహదపడుతుంది. గుండె ఆరోగ్యానికి వెల్లుల్లి ఏవిధంగా సహాయపడుతుందో వైద్యులు వివరిస్తున్నారు.

రక్తపోటును తగ్గించడం..
వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచం చెందుతాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె మొత్తం పనితీరును మెరుగుపరచడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో వెల్లుల్లి మనకు ఎంతో ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల ధమనుల్లో అడ్డంకులు ఏర్పడతాయి. దీంతో తీవ్రమైన గుండె సమస్యల బారిన పడాల్సి వస్తుంది. కనుక వెల్లుల్లిని తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి గుండె పనితీరు మెరుగుపడడంతో పాటు గుండె కండరాలు బలంగా తయారవుతాయి. రక్తాన్ని పలుచగా చేస్తుంది.. వెల్లుల్లిలో ఉండే సమ్మేళనాలు రక్తాన్ని పలుచగా చేసి రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తాయి. దీంతో గుండె జబ్బుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. అయితే రక్తం పలుచగా అవ్వడానికి మందులు వాడే వారు వెల్లుల్లిని వాడే విషయంలో జాగ్రత్త వహించాలి. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల తలెత్తే ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి.

రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు.. ఎందుకంటే..?

మరుసటి రోజు చిరుతిళ్లను తినాలనే కోరిక కలుగుతుంది. కనుక మనం నిద్రించే ముందు తీసుకోవాల్సిన ఆహారంపై తగిన శ్రద్ధ చూపించడం చాలా అవసరం. మనం తీసుకునే భోజనమే మన నిద్ర నాణ్యతను ప్రభావితం చేస్తుంది. కనుక రాత్రి భోజన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. రాత్రి భోజనంలో కొన్ని ఆహారాలను నిషేధించాలి. రాత్రి భోజనంలో తీసుకోకూడని కొన్ని ఆహారాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

కారంగా ఉండే ఆహారాలు..
కారంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీని వల్ల నిద్రపోవడం కష్టమవుతుంది. కనుక వీటికి బదులు నిద్రించే ముందు హెర్బల్ టీ లేదా పెరుగన్నం వంటి ఆహారాలను తీసుకోవడం మంచిది. కాఫీ, టీ లలో కెఫీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే కెఫీన్ శరీరంలో గంటల తరబడి ఉంటుంది. ఇది నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. కనుక కెఫీన్ కు బదులుగా గోరు వెచ్చని పాలు, హెర్బల్ టీ లను తీసుకోవడం ఉత్తమం.
మద్యం తీసుకోవడం వల్ల మొదట్లో నిద్రపోయినప్పటికీ ఇది నిద్ర చక్రానికి ఆటంకం కలిగిస్తుంది. ఫలితంగా నిద్రలేమితో పాటు నిద్ర నాణ్యత కూడా లోపిస్తుంది. కనుక నిద్రించే ముందు ఆల్కహాల్ ను తీసుకోకపోవడమే మంచిది. కొవ్వు ఉండే ఆహారాలు సులభంగా జీర?మవ్వవు. దీంతో కడుపులో అసౌకర్యం, నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక నిద్రించే ముందు పండ్లు, కూరగాయలు వంటి ఆహారాలను తీసుకోవాలి.
చక్కెర ఆహారాలు..
చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల శక్తి తగ్గిపోతుంది.నిద్రపోవడం కష్టంగా మారుతుంది. కనుక నిద్రించే ముందు చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోకూడదు. నిద్రించే ముందు ఎక్కువగా భోజనం చేయడం వల్ల కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. కనుక పడుకోవడానికి కొన్ని గంటల ముందుగానే తేలికగా జీర?మయ్యే ఆహారాన్ని తీసుకోవాలి.

బ్యాక్ అందాలతో సెగలు పుట్టిస్తున్న అలియా..



బ్యాక్ అందాలతో సెగలు పుట్టిస్తున్న అలియా.. అవుట్ ఫిట్ లో ప్రత్యేకత ఏంటో తెలుసా? ప్రముఖ బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కూతురుగా, ప్రముఖ హీరోయిన్ సోనమ్ కపూర్ చెల్లిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది రియా కపూర్. తొలిసారి 2010లో ఐషా అనే చిత్రంతో నిర్మాతగా తన వృత్తిని ప్రారంభించింది. ఒకవైపు చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తూనే.. మరొకవైపు తన సోదరి సోనమ్ కపూర్ తో కలిసి ఫ్యాషన్ లైన్ రీసన్ అనే బ్రాండెడ్ దుస్తుల వ్యాపారాన్ని కూడా ప్రారంభించింది. అలాంటి ఈమె నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ స్టార్ హీరోయిన్స్ ఔట్ ఫిట్ డిజైన్లను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇప్పుడు మరోసారి ఆలియా భట్ లేటెస్ట్ అవుట్ ఫిట్ ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఆలియా భట్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అందరి దృష్టిని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ధరించిన ఈ దుస్తులలో అందరి చూపు ఈమె బ్లౌజ్ పైనే పడడం గమనార్హం. అసలు విషయంలోకి వెళ్తే రా సిల్వర్ తో ఈమె బ్లౌజును చాలా చక్కగా డిజైన్ చేశారు. ఇకపోతే ఆలియా భట్ ధరించిన అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. ప్రముఖ డిజైనర్ బ్రాండ్ అనావిలకీ చెందిన టూ - టోన్, డీప్ మాస్ గ్రీన్ కలర్ ఫ్యూర్ లెనిన్ చీర కట్టుకుంది. దీనికి కాంబినేషన్ లో డిజైనర్లు రింపిల్, హర్ ప్రీత్ రూపొందించిన కస్టమ్ మేడ్, హెవీలీ ఎంబెల్లిష్డ్ రా సిల్వర్ హాల్టర్ నెక్ బ్లౌజ్ ధరించింది. దీనిని ప్రాచీన వెండి ఆభరణాల డిజైన్లు, అలాగే రా జువెలర్స్ ఉపయోగించి చాలా వినూత్నంగా డిజైన్ చేశారు.మొత్తానికైతే డిఫరెంట్ ఔట్ ఫిట్ లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది అలియా భట్.

ాూజవతీఅంవఎవత్ ఇకపోతే ఈమె ఈ ప్రత్యేకమైన అవుట్ ఫిట్ ను ధరించడానికి గల కారణం విషయానికొస్తే.. ముంబైలో జరిగిన రామాయణ సినిమా ప్రీమియర్ స్క్రీనింగ్ కోసం ఈ ల్యాండ్ మార్క్ స్టైల్ ను ఈమె ఎంపిక చేసుకున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ రియాకపూర్ డిజైన్ చేసిన ఈ లుక్ సాంప్రదాయ చేనేతకు సరికొత్త గ్లామర్ ను జోడించింది. రామాయణ విషయానికి వస్తే.. నితీష్ తివారి దర్శకత్వంలో నమిత్ మల్హోత్ర భారీ బడ్జెట్ లో రూపొందించిన ఇతిహాస చిత్రం రామాయణ. దీపావళి సందర్భంగా నవంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా మొదటి భాగాన్ని ఈ దీపావళికి విడుదల చేయబోతున్నారు. చేస్తామని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

సినిమా న్యూస్

గ్లామరస్ లుక్స్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారిన సమంత!

గ్లామరస్ లుక్స్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారిన సమంత! సౌత్ ఇండియన్ లేడీ సూపర్‌స్టార్ సమంత రుత్ ప్రభు ఏది చేసినా అదొక సంచలనమే! తాజాగా ఆమె షేర్ చేసిన గ్లామరస్ ఫోటోషూట్ పిక్స్ తో పాటు 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ' షోలో జరిగిన ఒక ఎమోషనల్ అండ్ స్వీట్ ఇన్సిడెంట్ ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. రెడ్ డ్రెస్డ్ ఔట్‌ఫిట్‌లో రాయల్ లుక్‌తో మెరిసిన సమంత ఫ్యాషన్ ఎంపికలు ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇలా వున్నాయి.. రాయల్ రెడ్ ఔట్‌ఫిట్‌లో ఎలిగెంట్ అవతార్: తాజా ఫోటోషూట్‌లో సమంత 'నూరియా' బ్రాండ్‌కు చెందిన రెడ్ రంగు డ్రెస్డ్ ఇండో-వెస్ట్రన్ గౌన్‌లో దేవకన్యలా మెరిసిపోయారు. పర్ఫెక్ట్ ఫిట్‌తో ఉన్న ఈ ఔట్‌ఫిట్‌కు 'అమామా జ్యువెలరీ' నుంచి తీసుకున్న గ్రీన్ స్టోన్ గోల్డ్ చోకర్, మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ మరియు స్లీక్ బ్రాస్‌లెట్ జత చేశారు. పూజా, అమృత సింగ్ స్టైలింగ్‌లో, జుట్టును వెనక్కి ముడివేసి ఆమె ఇచ్చిన పోజులు ఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. రాజ్‌దీప్ రణావత్ సిల్క్ కఫ్తాన్ డ్రెస్: మరో పిక్‌లో సమంత 'రాజ్‌దీప్ రణావత్' లగ్జరీ కలెక్షన్‌కు చెందిన 'ఇమామా' ప్రింటెడ్ 100% ప్యూర్ సిల్క్ కఫ్తాన్ కేప్ డ్రెస్‌లో కనిపించారు. వెయిస్ట్ దగ్గర బెల్టెడ్ టై, స్లీవ్ స్లిట్ డీటైలింగ్‌తో ఉన్న ఈ డ్రెస్ ఆమెకు ఎంతో కంఫర్ట్‌తో పాటు క్లాసీ లుక్‌ను అందించింది.



రజనీకాంత్ 'ధర్మన్'లో శ్రీలీల!



మూగ ప్రేమలో పవర్ఫుల్

రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ధర్మన్'. యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా లెజెండరీ నటుడు కమల్ హాసన్‌కు చెందిన 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' మరియు 'టర్మరిక్ మీడియా' బ్యానర్లు సంయుక్తంగా ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కొద్దికాలంగా సోషల్ మీడియాలోనూ, సినీ వర్గాలలోనూ శ్రీలీల ఈ చిత్రంలో నటిస్తారనే వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. తాజాగా మేకర్స్ ఈ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. చిత్రంలో భాగం కాబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఇప్పటివరకు చూడని విభిన్నమైన (డాక్టర్) కనిపించనున్నట్లు తెలుస్తోంది.

'ఇట్లు అర్జున' ట్రైలర్ టాక్



యాక్షన్ ఇందులో హీరో అర్జున్ పాత్ర చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. మాటలు రాని ఒక యువకుడిగా అనీష్ కనిపించడం విశేషం. దీఎ: వీ్రాతీుంష్ముుత్ప్ర ।ా 4 చీశీజ 2026 5:08 ూవీ ాష్ముుతీవ: ఇట్లు అర్జున ట్రైలర్ టాక్: మూగ ప్రేమలో పవర్ఫుల్ యాక్షన్ కింగ్ నాగార్జున సమర్పణలో, దర్శకుడు వెంకీ కుడుముల నిర్మాతగా మారి తెరకెక్కించిన మూవీ ఇట్లు అర్జున. కొత్త కుర్రాడు అనీష్ హీరోగా పరిచయమవుతున్న ఈ సినిమా ట్రైలర్ ను ఎన్టీఆర్ విడుదల చేయడంతో మంచి బజ్ వచ్చింది. నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న ఈ మూవీ ట్రైలర్ ఒక ప్రామిసింగ్ రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా సాగింది. యూత్‌ను ఆకట్టుకునే లవ్ ట్రాక్‌తో పాటు కాస్త ఇంటెన్స్ క్రైమ్ ఎలిమెంట్స్ జోడించి ట్రైలర్ ను నీట్‌గా కట్ చేశారు. ఇందులో హీరో అర్జున్ పాత్ర చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. మాటలు రాని ఒక యువకుడిగా అనీష్ కనిపించడం విశేషం. సైగలతోనే తన భావాలను, ప్రేయసిపై ఉన్న ఇష్టాన్ని వ్యక్తపరిచే తీరు కొత్తగా ఉంది. పద్ధతిగా ఉంటూ చదువుకునే కాలేజ్ అమ్మాయి పాత్రలో అనస్వర రాజన్ తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో మెప్పించింది. మాటల్లో చెప్పలేనంత ప్రేమను కళ్లతోనే పండించే లవ్ స్టోరీ యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉంది. వీరిద్దరి మధ్య నడిచే సన్నివేశాలు సహజంగా కుదిరాయి. ాూజవతీఅంవఎవత్ కేవలం ఫీల్ గుడ్ ప్రేమకథ మాత్రమే కాకుండా కథలో బలమైన కాన్ఫ్లిక్ట్ తీసుకొచ్చారు. వేయి కోట్ల విలువైన ఒక పెన్‌డ్రైవ్ చుట్టూ తిరిగే క్రైమ్ డ్రామా సినిమాను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ఉంది. లోకల్ గ్యాంగులు, రౌడీలు వెంటపడటం, పోలీస్ ఛేజింగ్‌లతో యాక్షన్ డోస్ గట్టిగానే పెంచారు. ముఖేష్ రుషి, కలైయరసన్ విలనిజం ట్రైలర్‌లో ఇంటెన్స్ వైబ్‌ను తీసుకొచ్చింది. అసలు ఆ పెన్‌డ్రైవ్ సమస్యలోకి హీరో ఎలా వచ్చాడనేది ఆసక్తి రేపుతోంది. దర్శకుడు మహేష్ ఉప్పల రాసుకున్న స్క్రిప్ట్‌లో రొమాన్స్, యాక్షన్, సస్పెన్స్ మూడ్స్‌ను చక్కగా బ్యాలెన్స్ చేసినట్లు కనిపిస్తోంది. మొదటి సినిమాతోనే ఇలాంటి సవాలుతో కూడిన మూగ పాత్రను ఎంచుకుని అనీష్ మంచి సాహసమే చేశాడు. ఛేజింగ్ సీన్లలో చూపించిన ఎనర్జీ, ఎమోషనల్ సీన్లలో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ ఒక కొత్త నటుడిలా కాకుండా చాలా కాన్ఫిడెంట్‌గా అనిపించాయి. డైలాగ్స్ లేకపోయినా తన బాడీ లాంగ్వేజ్‌తోనే క్యారెక్టర్‌ను నడిపించేందుకు బాగానే కష్టపడ్డాడు. టెక్నికల్ పరంగా చూస్తే తమన్ అందించిన నేపథ్య సంగీతం ఈ ట్రైలర్‌కు పెద్ద అసెట్‌గా నిలిచింది.

గోల్డెన్ టచ్‌తో బ్లాక్ అవుట్‌ఫిట్..



కీర్తి సురేష్ లుక్‌లో ఆ క్లాసే వేరు! టాలీవుడ్ లో తన అందం అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసే నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ ఎప్పుడూ తన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌తో ఆకట్టుకుంటూనే ఉంటారు. తాజాగా ఆమె నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'అక్క' ప్రమోషన్లలో భాగంగా షేర్ చేసిన వింటేజ్-ఇన్స్పైర్డ్ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. బ్లాక్ అండ్ గోల్డెన్ కాంబినేషన్‌లో కీర్తి ప్రదర్శించిన రాయల్ స్టైలింగ్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. రామ్ మంగో డిజైనర్ వేర్‌లో రాయల్ లుక్: ప్రముఖ సెలబ్రిటీ స్టైలిస్ట్ మోహిత్ రాయ్ ఆధ్వర్యంలో కీర్తి సురేష్ ఈ స్టన్నింగ్ లుక్‌ను క్యారీ చేశారు. ప్రసిద్ధ లేబుల్ 'రామ్ మంగో' బ్రాండ్‌కు చెందిన స్లీక్ బ్లాక్ హై-నెక్ బ్లౌజ్, దానికి మ్యాచింగ్‌గా గోల్డెన్ ఫ్లోరల్ ఎంబ్రాయిడరీతో కూడిన లాంగ్ ఫ్లోయింగ్ స్కర్ట్‌లో కీర్తి ఎంతో అందంగా మెరిసిపోయారు. దీనికి తోడు ఓపెన్ గోల్డెన్, ఆలివ్ జాకెట్ ఈ ఔట్‌ఫిట్‌కు మరింత ఎగ్జిటివ్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ాూజవతీఅంవఎవత్ రౌండ్ సన్‌గ్లాసెస్, లాంగ్ బ్రెయిడ్ హైలైట్: ఈ ట్రెండీ అవుట్‌ఫిట్‌కు తగినట్లుగానే ఆమె యాక్సెసరీస్ కూడా చాలా పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. లుక్‌కి మరింత షార్ప్ ఎడ్జ్ తెచ్చేందుకు రౌండ్ సన్‌గ్లాసెస్ ధరించగా, అపలా బై సుమిత్ర బ్రాండ్‌కు చెందిన సున్నితమైన గోల్డ్ జ్యువెలరీ సాఫ్ట్ గ్లీమ్‌ను ఇచ్చింది. ఇక తేజి సింగ్ అందించిన లాంగ్ బ్రెయిడ్ హెయిర్‌స్టైల్, అఫూ జైన్ చేసిన పర్ఫెక్ట్ మేకప్ ఈ వింటేజ్ స్టైల్‌ను ఎంతో పాలిష్డ్‌గా మార్చేశాయి.

Printed by HAMARA WARANGAL PRINTERS AND GRAPHICS Published by GUNDLA SRINIVAS on behalf of GUNDLA SRINIVAS, printed at WARANGAL and published at H-NO: 2-55, PEDDAPUR VENKATAPUR MANDAL, PEDDAPUR, WARANGAL, TELANGANA - 506168. editor CHENNA RAMA KRISHNA.9573317147,8096914960